ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

సోమవారం 07 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:16



# బీజేపీ వేములవాడ అర్బన్ మండల సమావేశం

**వేములవాడ,సెప్టెంబర్,06:ప్రజాజ్యోతి.**

ఆదివారం రోజున వేములవాడ భారతీయ జనతా పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేగుల.

మిగతా 2 లో



## - గమ్యం హోటల్‌ను ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

# యాత్రికులకు గమ్యం. ... సౌకర్యాల నిలయం !

**వెల్గటూర్, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి,**

వెల్గటూర్ మండలం పాశిగాం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గమ్యం హోటల్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి, కోటిలింగాల, గూడెం గుట్టకు వచ్చే భక్తులు, యాత్రికులకు గమ్యం హోటల్ ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ,మంచిర్యాల, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, లక్షెట్టిపేట ప్రాంతాల నుంచి కరీంనగర్, హైదరాబాద్ వైపు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సైతం ఈ హోటల్ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

మిగతా 2 లో



# కరెంట్ షాక్ బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం

**బీర్‌పూర్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

కరెంట్ షాక్‌తో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బీర్ పూర్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన పర్వతం అంజన్న ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మరణించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.అంజన్న భార్య వసంత పేరు మీద రూ. 4.50 లక్షల బాండ్, అలాగే రూ. 50 వేల నగదు చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.

మిగతా 2 లో



# యాత్రికులకు గమ్యం. ... సౌకర్యాల నిలయం !

మొదటిపేజీ తరువాయి

ప్రయాణికులు, భోజన ప్రియుల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ గమ్యం హోటల్ మంచి ఆదరణ పొందాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాజుల రవికుమార్ ,పీసీసీ కార్యవర్గ సభ్యులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు,నాయకులు, అభిమానులు పాల్గొన్నారు,

# కరెంట్ షాక్ బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం: ఎమ్మెల్యే సంజయ్ కుమార్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న కుటుంబాల పక్షాన తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరణించిన అంజన్న పిల్లల చదువుకు ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా ప్రత్యేక కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్, ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ పర్వతం రవి, ప్రముఖ నాయకులు శ్రీనివాస్ రావు, జిల్లా యూత్ అధ్యక్షుడు బీరం రాజేష్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, లైన్ మెన్ సతీష్ మరియు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# బీజేపీ వేములవాడ అర్బన్ మండల సమావేశం

మొదటిపేజీ తరువాయి

సంతోష్ బాబు గారు హాజరై నాయకులకు కార్యకర్తలకు రాబోవు రోజులలో పార్టీ బలోపేతం కొరకు, ప్రజా సమస్యలపై పోరాటం కొరకు పలు విషయాలు చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్ మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్ మండల కార్యదర్శి సంజీవరెడ్డి సీనియర్ నాయకులు రేగుల పరుశురాం, పల్లెబోయిన అంజన్న యాదవ్, కొమురె అంజన్న, జింక శేఖర్  శక్తికేంద్రం ఇంచార్జ్ పెరంగనిమల్లేశం భూత్ అధ్యక్షులు ఎడ్ల హరీష్ నాయకులు చొక్కాలప్రశాంత్ మంజెడి రాంబాబు, గుగ్గిళ్ళ చిన్న తదితరులు పాల్గొన్నారు

# కళ్లకు గంతలు కట్టుకుని బీఆర్ఎస్ నాయకుల వినూత్న నిరసన

## - గ్రామపంచాయతీలకు పారిశుద్ధ్య నిధులు విడుదల చేయాలని డిమాండ్

**ముస్తాబాద్, సెప్టెంబర్ 6: (ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండల్ తెర్లుమద్ది గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం వినూత్న నిరసన చేపట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని తమ ఆందోళనను వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీలకు సర్పంచులు ఎన్నికై సుమారు తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికీ, ఇప్పటివరకు పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, మురుగునీటి కాల్వల నిర్వహణ, చెత్త సేకరణ తదితర పనులు సక్రమంగా చేపట్టలేని పరిస్థితి నెలకొందని తెలిపారు.గ్రామపంచాయతీల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్యం కీలకమని, అయినప్పటికీ అవసరమైన నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు.తక్షణమే గ్రామపంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ నిధులు విడుదల చేసి, గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డమీది రాంచంద్రమ్, నాగుల శ్రీనివాస్, బైతి నవీన్, ఈసారి కృష్ణ, బద్ద రాములు, బాల నింగం, పర్శరాములు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# 420 హామీలు.. 6 గ్యారెంటీలు

## - 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన

**ముస్తాబాద్, సెప్టెంబర్ 6: (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ముస్తాబాద్ పట్టణంలో ఆరో రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు.ముస్తాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారిందని, పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఇప్పటికే ఉన్న డ్రైనేజీలు సైతం సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రత నెలకొంటోందని తెలిపారు.అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం బాకీ కార్డులను పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పట్టణాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'వెలుగుల దాత' పూదరి దత్తాగౌడ్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు

## 'ఉత్తమ ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్'గా సత్కారం



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి:**

పేద ప్రజల కళ్లల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రముఖ సామాజికవేత్త, లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ పూదరి దత్తాగౌడ్‌కు ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది నిరుపేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి చికిత్సలు, శస్త్రచికిత్సలు అందించడంలో చేసిన విశేష సేవలను గుర్తించిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320+ ఆయనకు 'ఉత్తమ ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్' అవార్డును ప్రకటించింది.ఆదివారం రామగుండంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు పూదరి దత్తాగౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆపన్నులకు అండగా నిలుస్తూ, సమాజ సేవలో దత్తాగౌడ్ తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. పేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తూ ఎంతోమందికి చూపును ప్రసాదించడం అభినందనీయమన్నారు. ఆయన సుదీర్ఘకాలంగా కొనసాగిస్తున్న సేవలకు ఈ పురస్కారం తగిన గుర్తింపని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో లయన్స్ ప్రముఖులు సింహారాజు కోదండరాములు, దీపక్ భట్టాచార్య, మోర భద్రేశం, ఊదరి చంద్రమోహన్, కట్కూరి సత్యనారాయణ, బుద్దార్తి సతీష్ కుమార్, వంగల రవీందర్ తదితరులు పాల్గొని దత్తాగౌడ్‌కు అభినందనలు తెలిపారు.

# పల్లెల్లో కనుమరుగవుతున్న కుమ్మరుల సారే

## - ప్లాస్టిక్ వాడకంపై ప్రజలు మోగ్గు. - ఆసరా పింఛన్ ఇచ్చి ఆదుకోవాలి.

కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)



పల్లెల్లో మట్టితో సారే పరికరంతో పాత్రలు చేసే కుమ్మరులు ప్రజలు ప్లాస్టిక్ వాడకం పై మోగ్గుచూపడడంతో సారెకు గిరాకి లేక మూలకు పడ్డాయి .ఈ సారెను జీవ నో.భృతిగా నమ్ముకొని బ్రతికే కుమ్మరులు ఆర్థిక ఇబ్బందులతో పూట గడువక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని కుమ్మరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల్లో కుమ్మరి కులస్తులు ఉన్నారు. వారి ఓట్లు కావాలి తప్ప వారి బాగోగులపై పట్టించుకునే నాధులే కరువయ్యారని వాపోతున్నారు. సా రేతో మట్టి పాత్రలు చేసే కుమ్మరి కులాస్తులను. కళాకారులుగా ప్రభుత్వం గుర్తించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కల్లుగీత కార్మికులను. చేనేత .కార్మికులను గుర్తించి. ప్రభుత్వం ఆసరా పింఛన్ మంజూరు చేసి ఆదుకుంటుంది. అయినప్పటికీ కుమ్మరి కులాస్తులను వారిలాగా గుర్తించకపోవడం. ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు. ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని. కుమ్మరి కులస్తులకు చేనేత .కల్లుగీత కార్మికుల లాగా .ఆసరా పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కుమ్మరి కులస్తులు కోరుతున్నారు.



## కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి తురకల మద్దికుంటలో బీఆర్ఎస్ నిరసన

పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలను 1000 రోజులు పూర్తయినా అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు తురకల మద్దికుంట గ్రామ పంచాయతీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బాకీ కార్డులను పంపిణీ చేశారు. హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, ఎండీ చంద్ పాషా, మాజీ ఎంపీటీసీ స్వప్న-రాంచందర్, బుర్ర నరేష్, చి. రాంచంద్రారెడ్డి, అక్కేపల్లి స్వామి, ఎజాజ్, దాడి ఐలయ్య, ఈ. శంకర్, ముక్కెర లక్ష్మయ్య, అజ్జు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

## - నిజామాబాద్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేట,సెప్టెంబర్.06 (ప్రజాజ్యోతి)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన దొంగ హామీలతో గద్దెనెక్కిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులను గడపగడపకు పంపిణీ చేశారు. రైతులకు యూరియా కొరత పెన్షన్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద తులం బంగారం ఉపాధి కూలీలకు 12 వేలు నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను విస్మరించిందని, రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులను మోసం చేసిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. 6 గ్యారంటీలు అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ బాకీ కార్డులను ఇంటింటికీ అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈర్ల పరశురాములు, తాళ్లపెల్లి మధు, సయ్యద్ మస్తాన్, సంటి ప్రసాద్, కొండం శివ, మాదాసు భూమయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లేశం, రవి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాబాద్‌లో 76 మందికి డయాబెటిక్ పరీక్షలు

## - లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు




పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి:

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక, డిస్ట్రిక్ట్ 320+ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మాబాద్ గ్రామంలో ఉచిత డయాబెటిక్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దాదాపు 76 మందికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించారు.ప్రజల్లో మధుమేహంపై అవగాహన పెంచడంతో పాటు, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రంగనాయక అధ్యక్షులు లయన్ శ్రీ లింగాల తిరుపతి రెడ్డి, సెక్రటరీ తాళ్ల మురళీకృష్ణ, నల్ల మధుకర్ రెడ్డి, పులిపాక రవీందర్‌తో పాటు పలువురు లయన్ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్థులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# ఆలయ ట్రస్ట్ చైర్మన్ గా హనుమంత రెడ్డి

**చొప్పదండి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయట్రస్టు చైర్మేన్ గా గుర్రం హనుమంత రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికను ఎలక్షన్ అధికారులు కటకం భూమయ్య, దూస లక్ష్మినర్సయ్య, గుర్రం రాంరెడ్డి ప్రకటించారు. అనంతరంప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మేన్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్ను కునేందుకు సహకరించిన ఆలయ ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజులలో కమిటి పేర్లను ప్రకటిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులకు సహాయకులుగా ఆలయట్రస్టు నిర్వహాకులు దండెలింగన్న, దూస రాము పాల్గొన్నారు.



# బావుసాయిపేట బస్టాండ్ ఆవరణలో మురుగు నీటి నిల్వ

## - డ్రైనేజీ లేక ప్రయాణికుల అవస్థలు

## - ప్రజా పాలన గ్రామ సభల్లో చెప్పినా పట్టించుకోని అధికారులు

**కోనరావుపేట,సెప్టెంబర్. 06(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ బస్టాండ్ ఆవరణలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంతో బస్టాండ్ ఆవరణ





అధ్వాన్నంగా మారింది.గతంలో నిర్వహించిన పాలమూరు – ప్రజా పాలన గ్రామ సభల్లో గ్రామస్తులు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ లోకి వెళ్లాలంటే మురుగు నీటిలో నడవాల్సిన దుస్థితి నెలకొంది. దుర్వాసనతో ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సి వస్తోంది.వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని, దోమల బెడద పెరిగి రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ స్పందించి బస్టాండ్ ఆవరణలో డ్రైనేజీ నిర్మించి, మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విధి వంచిత కుటుంబానికి ఆర్థిక చేయూత - మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

## - బావుసాయిపేట నిరుపేద కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం

**కోనరావుపేట,సెప్టెంబర్.06 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన వడ్నాల రాజు (18) రెండు నెలల క్రితం చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.రాజు తండ్రి చిన్నతనంలోనే అనారోగ్యంతో మృతి చెందగా, అప్పటి నుంచి రాజు చదువుకుంటూనే చిన్న చిన్న పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు.రాజు మృతితో ఆ నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయింది. మృతునికి 8వ తరగతి చదువుతున్న సోదరి వైష్ణవి, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన తల్లి రాజేశ్వరి ఉన్నారు. సొంత ఇల్లు కూడా లేని ఆ కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న రుద్రంగి మండల కేంద్రానికి చెందిన జడ్పీహెచ్ఎస్ 2000–2001 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు.ఆదివారం రోజున బావుసాయిపేట గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద అయిన ఈ కుటుంబానికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లూరి గంగారెడ్డి, దరిపెల్లి రవి, గడప వేణు, కాదాసు మహేందర్, కాదాసు లక్ష్మణ్, రేగుల మల్లేశం, ఆకుల రవి,సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా, నందు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేష్, దేవయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరికలు

**ఇల్లంతకుంట సెప్టెంబర్6(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు యువకులు, తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. పార్టీ అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవితక్క పాంచజన్య సూత్రాలకు ఆకర్షితులై, పార్టీ నిర్మాణంబలోపేతం కోసం పనిచేసేందుకు ముందుకు వచ్చిన వారికి మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమల్ల చైతన్య కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జ్ లింగంపల్లి నాగరాజు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా చైతన్య నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై వివిధ వర్గాల నుంచి ప్రజలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇల్లంతకుంట మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఒల్లాల శ్రీనివాస్,రాజశేఖర్, రఘు, అర్జున్, భరత్ తదితరులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు

# రాజన్నఆలయంవద్దభక్తులకు అన్నదానంతో పాటు సీట్ల పంపిణీ మై వేములవాడ సేవా ట్రస్ట్



**వేములవాడ,సెప్టెంబర్,06:ప్రజాజ్యోతి.**

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1975 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్ర మంలో భాగంగా ఆదివారం రో జున రాజన్న ఆలయంవద్ద150 మంది పేదలకు భక్తులకు అన్న దానం తో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటి అన్నదాత లుగా ఓడ్యాల శివాంష్ పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మా నాన్న వేణు,హరిత దంపతులు, జన గామ శృతి శర్మ పుట్టినరోజు సందర్భంగా మీది అమ్మానాన్న కామారెడ్డి వాస్తవ్యులు జనగా మ రామ్మోహన్ శర్మ సంధ్యా రా ణి దంపతులు వీరిచెల్లెలు శ్రీవల్లి శర్మ అత్తలూరి చంద్రకళ పుట్టి నరోజు సందర్భంగా వీరి భర్త అత్తలూరి రాజశేఖర్ శర్మ వీరి కూతుళ్లు చిన్నారులుశివసాయి తేజ సాయి శివాని పెళ్లిరోజు సందర్భంగా నేరెళ్ల శేఖర్ గౌడ్ జ్యోతి దంపతులు బన్నీ పుట్టిన రోజు సందర్భంగా మస్కట్ నుండి వీరి అమ్మ గారైన శ్రీమతి మధుమతి వస్తాద్ బాలరాజు గారి జ్ఞాపకార్థం వీరికుమారుడు కోడలు రాజేష్ సాహిత్య దంప తులు, గౌరవేణి ఎల్లయ్య జ్ఞాప కార్థంవీరిసతీమణిపద్మకూతురు అల్లుడు దివ్య శ్రీనివాస్ దం పతులు కుమారులు కోడళ్ళు ప్రశాంత్ హారిక దంపతులు నాగరాజు ఉమా దంపతులు గౌరవేని లచ్చవ్వ చిన్నారులు శివ కళ్యాణ్ తనుశ్రీ తదిత రులు నేరెళ్ల సుదర్శన్ జ్ఞాప కార్థం వీరి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.మీ పుట్టినరోజు మీ పెళ్ళిరోజు,



ఇతరత్ర కార్యక్రమాలకు పేద లకు ఒక్కపూట అన్నదానం చేయాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 9246939388 కు సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యు లు గొంగళ్ల రవికుమార్ ఓడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ మహ మ్మద్.రఫిక్,నంది.సాయికుమార్ పసుల శ్రీధర్ గొట్టం శ్రీనివాస్ చిరంజీవి వొడ్యాల శివాంష్ త దితరులు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో అదనపు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం... సర్పంచ్ బాల్రాజ్ నర్సాగౌడ్....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండలంలోని బండ లింగంపల్లి గ్రామానికి విద్యుత్ సంబంధించిన ఇబ్బందులు ఎదుర్కోవడంతో సర్పంచి బాలరాజ్ నర్సయ్య గౌడ్ వెంటనే అధికారులతో మాట్లాడి అదనపు ట్రాన్స్ఫార్మర్ను వేయించారు .ఈ ట్రాన్స్ఫార్మర్ను ఆదివారం రోజు బాలరాజు నర్సాగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలరాజు నరసగౌడ్ ఉపసర్పంచ్ బొడ్డు రాజు వార్డు సభ్యులు కొత్తపెల్లి వజ్రా నరసింహులు, కొడుముంజ మనిషా రాజు మార్పు బాలచందర్ బొడ్డు మహేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లా గౌడ్ శివాలయ కమిటీ అధ్యక్షుడు నర్రా అంజిరెడ్డి నాయకులు రమేష్ గౌడ్ సాయి గౌడ్ ముచ్చర్ల బాలకృష్ణ మల్లయ్య పాపిరెడ్డి దేవయ్య కుడుముంజ దేవయ్య కొండే రాజిరెడ్డి మాచర్ల దేవరాజ్ సాగర్ క్రాంతి ఎన్పీడీఎల్ సిబ్బంది నవీన్ బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులుగా పత్తిపాక టీచర్లకు అవార్డులు

**ధర్మారం,సెప్టెంబర్6(ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, పత్తిపాక ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు సముద్రాల కృష్ణ మోహనమూర్తి ఈ అవార్డులను అందుకున్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోట అడ్వాన్స్డ్ ఇన్స్టిట్యూషన్లో శనివారం రాత్రి ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో కోట విద్యా సంస్థల చైర్మన్ అంజిరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు.వృత్తి నిబద్ధతతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని అంజిరెడ్డి తెలిపారు.కార్యక్రమానికి కే.ఎస్. అనంతచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించగా,ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోనరావుపేటలో రెడ్డి సంఘం సమావేశం - జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

- మొట్టమొదటిసారిగా మండలానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షుడికి ఆత్మీయ సత్కారం

**కోనరావుపేట,సెప్టెంబర్.06 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సంఘం సమావేశం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షునిగా గుండరపు కృష్ణారెడ్డి, ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా మండలానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షునికి రెడ్డి సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం బలోపేతం, రెడ్డి సామాజిక వర్గ అభివృద్ధి, ఐక్యత, ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సంఘాన్ని మండల స్థాయిలో మరింత బలోపేతం చేసి, అందరినీ కలుపుకుపోవాలని జిల్లా అధ్యక్షుడు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడక్ కమిటీ అధ్యక్షులు కరెండ్ల రమేష్ రెడ్డి, ఓసి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాగిడి బాపురెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కస్తూరి భగవంతరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి, రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సంజీవరెడ్డి, రాఘవరెడ్డి, వెంకట్ రెడ్డి, మండల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారూ.





# రైతు సమస్యలపై సెప్టెంబర్ 18న పెద్దపల్లిలో రైతు సదస్సు

## - రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## - తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి:**

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18న పెద్దపల్లిలో రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సమితి నాయకులు తెలిపారు. ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు సంఘం మరియు పౌరహక్కుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, ×ఖీఖ, రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో సదస్సు కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ×ఖీఖ రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య లు మాట్లాడారు. సెప్టెంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెద్దపల్లిలోని ఎం.డి. గార్డెన్స్‌లో ఈ సదస్సు జరుగుతుందని ప్రధాన వక్తలుగా మీాజ ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ ఖాసీం, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, సాగు ఖర్చులు పెరగడం, నాణ్యమైన విత్తనాలుఎరువులు అందుబాటులో లేకపోవడం, సాగునీటి సమస్య, పంట నష్టపరిహారం సకాలంలో అందకపోవడం, రైతులపై పెరుగుతున్న అప్పుల భారం వంటి సమస్యలు వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నాయని వారు అన్నారు.

**ప్రధాన డిమాండ్లు**

ప్రతి పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర కల్పించాలి. పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలను అరికట్టి రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ అందించాలి. రైతులందరికీ సకాలంలో రుణాలు, వడ్డీ రాయితీలు, పంట రుణమాఫీ అందించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించాలి. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి. కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు సంక్షేమ పథకాలు, రుణాలు, పంట నష్టపరిహారం అందించాలి. రైతు ఆత్మహత్యలను నివారించేందుకు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం, పునరావాసం కల్పించాలి. వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించాలి. రైతుల భూములపై ఉన్న సమస్యలను పరిష్కరించి భూమి హక్కులకు రక్షణ కల్పించాలి. రైతుల సమస్యలను కేవలం ఎన్నికల హామీలుగా కాకుండా శాశ్వత పరిష్కారాల దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై గ్రామస్థాయి నుంచి ఐక్య ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ రైతు సదస్సుకు పెద్దపల్లి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు, కౌలు రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, యువ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కె విశ్వనాథ్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకురి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డి రాజుల సంపత్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కాంపల్లి అంజన్న , రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఎల్ భీమన్న, ఇందారపు రాజపోషం రైతు సంఘం నాయకులు బియ్యాల స్వామి, గొట్టె లింగన్న, పెర్క బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి

## - డీసీపీ భూక్య రామ్‌రెడ్డి




**సుల్తానాబాద్, సెప్టెంబరు 6 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు చిన్నతనం నుంచే జీవితంలో ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే దిశగా కష్టపడి చదవాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాను చదువుకున్న విద్యార్థులను ఆదివారం సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి ఓపెన్‌హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ విధానాలపై అవగాహన కల్పించారు. సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్, జూలపల్లి ఎస్సై మల్లేష్, అదనపు ఎస్సై అశోక్‌రెడ్డి విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లోని రిసెప్షన్ కౌంటర్, రైటర్ రూమ్, సీఐ, ఎస్సైల ఛాంబర్లు, సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశాలతో పాటు నిందితులను ఉంచే గదులను చూపించి వివరించారు. అనంతరం డీసీపీ విద్యార్థులతో మాట్లాడి పోలీస్‌స్టేషన్‌లో చూసిన అంశాలపై ప్రశ్నలు అడిగి, వారి సందేహాలను నివృత్తి చేశారు. చిన్న వయసు నుంచే చట్టాలు, న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని డీసీపీ సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి సామాజిక సేవా సంస్థ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు పెద్దపల్లి కలెక్టరేట్, డీసీపీ కార్యాలయం, ఎన్టీపీసీ ప్రాంతాలను సందర్శించారు. కార్యక్రమంలో గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సుల్తానాబాద్ సర్కిల్ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### - పద్మశాలి ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి)**


ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పద్మశాలి కుల బాంధవులైన శ్రీ డి. సంజీవ్ కుమార్ (ప్రా.ఎ.పా. రాచర్ల గొల్లపల్లి) మరియు శ్రీ మ్యాన రవి (ప్రా.ఎ.పా. వెంకటాపూర్) ఉపాధ్యాయులను ఎల్లారెడ్డిపేట మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు శ్రీ వనం రమేష్ మరియు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, కుల బాంధవులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని అధ్యక్షులు వనం రమేష్ తెలిపారు.



## ఎల్లారెడ్డిపేట సర్పంచ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు....

### క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశం....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎలగందుల నరసింహులు గ్రామపంచాయతీ చట్టాన్ని దుర్వినియోగం చేశారంటూ రెండో బైపాస్ రోడ్ లోని సిసి రోడ్లు ధ్వంసం చేశారంటూ నవీన్ రెడ్డి అనే వ్యక్తి ఆన్లైన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కరీమా అగర్వాల్ క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ఆదేశించారు.

## ఎల్లారెడ్డిపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ ....

### - ఎస్ ఐ రమేష్ గౌడ్...

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి కరీంనగర్ కామారెడ్డి హైవేలో ఆదివారం రోజు సాయంత్రం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు వాహనాలను తనిఖీ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడలో ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

### - గాయత్రి మాత ఆలయంలో వీహెచ్‌పీ వేడుకలు: ధర్మ పరిరక్షణే లక్ష్యం

### - 63 ఏళ్లుగా సామాజిక, ధార్మిక సేవలందిస్తున్న వీహెచ్‌పీ: పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి

**వేములవాడ,సెప్టెంబర్,06:ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణంలోని గాయత్రి మాత ఆలయంలో విశ్వహిందూ పరిషత్ స్థాపన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 63 సంవత్సరాలుగా విశ్వహిందూ పరిషత్ హిందూ ధర్మ పరిరక్షణ, గోరక్షణ, మతమార్పిడుల నివారణ, ధార్మిక చైతన్యం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవలో ముందుకు సాగుతోందన్నారు. మతమార్పిడులకు గురైన అనేకమందిని తిరిగి స్వధర్మంలోకి తీసుకురావడంలో, లవ్ జిహాద్‌కు గురైన యువతులకు అండగా నిలవడంలో, అలాగే భవ్యమైన అయోధ్య శ్రీరామ మందిర నిర్మాణ ఉద్యమంలో విశ్వహిందూ పరిషత్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అనేక ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ హిందూ సమాజంలో ఐక్యత, ధార్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి గుండోజీ గోపాల్, జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, చేకూర్తి నవీన్, దండి గణేష్, కమలాకర్, రాజేష్, శివ, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

**ధర్మారం, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**



సామాజిక సేవలో భాగంగా కెనడాకు చెందిన ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మారం మండలం మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణుడు డాక్టర్ సతీష్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మూడు రోజుల క్రితం మల్లాపూర్ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ సుంచు మల్లేశం ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్‌ను కలిసి మండలంలోని గురుకుల బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందించాలని కోరారు. స్పందించిన దామోదర్ యాదవ్ వెంటనే ఉచిత నేత్ర పరీక్షలకు ఏర్పాట్లు చేశారు. పరీక్షల్లో కళ్లద్దాలు అవసరమని గుర్తించిన విద్యార్థులందరికీ మూడు రోజుల్లో ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు దామోదర్ యాదవ్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు అందించేందుకు ముందుకు వచ్చిన కొలుముల దామోదర్ యాదవ్‌కు సుంచు మల్లేశంతో పాటు మాజీ పేరెంట్స్ కమిటీ సభ్యులు వాడకాపురం రవి, కాంపల్లి తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయులు శ్వేత, రాణి, హెచ్ఎస్ సంతోషిని తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగుట్ట స్వయంభూ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నేడు గిరిప్రదక్షిణ

**కొత్తపల్లి ,సెప్టెంబర్ 6( ప్రజాజ్యోతి )**

కొత్తపల్లిలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి (చిన్నగుట్ట) సన్నిధిలో శ్రావణమాస కృష్ణపక్ష ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. శ్రీ వెంకటేశ్వర దేవాలయ ట్రస్టు, కొత్తపల్లి పట్టణ ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో పూజ్య గురువులు శ్రీ సురేష్ ఆత్మారామ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. సోమవారం ఉదయం 7:15 గంటలకు స్థానిక శ్రీ శ్రీ సచ్చిదానంద ఆశ్రమం, రామాలయం వద్ద నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుంది. సుమారు 2 కిలోమీటర్ల మేర గిరిప్రదక్షిణ కొనసాగనుండగా, చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు సైతం సులభంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం గిరిప్రదక్షిణ మార్గమధ్యంలో మంచినీటి సదుపాయం, కార్యక్రమం అనంతరం పులిహోర ప్రసాద వితరణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో గోవింద నామస్మరణ చేస్తూ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. కరీంనగర్, కొత్తపల్లితో పాటు పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో తరలివచ్చి గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని వారు పిలుపునిచ్చారు. మీడియా ప్రతినిధులు సోమవారం ఉదయం 7 గంటలకు హాజరై కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.





# ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు ప్రతి ఉద్యోగి తరలి రావాలి

### - రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడుగుల రాములు, ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు.

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 6( ప్రజాజ్యోతి )**

సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ వంతు ఉద్యమ బాధ్యతగా భారీ ఎత్తున తరలివచ్చి పోరాటంలో భాగస్వాములు కావాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడుగుల రాములు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈనెల 10న తలపెట్టిన మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన తెలంగాణ ఉద్యోగ సంఘం జక్కోజు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని పదే పదే అదే పనిగా చెప్పుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల మొండి వైఖరిని ప్రదర్శిస్తూ ఉద్యోగులను రోడ్ల మీదకి లాగడం ప్రభుత్వాలకు మంచిది కాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. “2023 జూలై నుండి రావలసిన పి. ఆర్.సి ని, బకాయి పడ్డ 6 డి.ఏ లను, రిటైర్మెంట్ ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించి,సి పి ఎస్ ను రద్దు చేసి ఓ. పి ఎస్. పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బలవంతంగా హెల్త్ కార్డులను కట్టబెట్టి అక్రమంగా జీతం కటింగ్ చేసే దుర్మార్గ విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.రెండు సంవత్సరాలు గడువు కోరడం సమస్యలను దాటవేయడమేననీ అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ముఖ్య సమన్వయకర్త ఎండి ఫయాజ్ అలీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి, సాదు రాజలింగం నాయకులు కత్రోజూ రమేష్ ,వీరన్న పటేల్ మాదూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పత్తిపాక, నర్సింగాపూర్, బొమ్మరెడ్డిపల్లిలో ఆలయాల్లో చోరీ తాళాలు పగలగొట్టి బంగారం, వెండి ఆభరణాలు,హుండీలు అపహరణ





**ధర్మారం,సెప్టెంబర్6(ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలంలోని పత్తిపాక, నర్సింగాపూర్, బొమ్మరెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు.పలు ఆలయాల తాళాలు పగలగొట్టి దేవతామూర్తులపై ఉన్న బంగారం, వెండి ఆభరణాలతో పాటు హుండీలను ఎత్తుకెళ్లారు.పత్తిపాక నుంచి నర్సింగాపూర్ వెళ్లే ప్రధాన రహదారి వెంట పత్తిపాక గ్రామానికి చెందిన ఎల్లమ్మ ఆలయం,పెద్దమ్మ ఆలయాలు ఉన్నాయి. అలాగే నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెద్దమ్మ ఆలయం కూడా రహదారికి సమీపంలో ఉంది. బొమ్మరెడ్డిపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం, మల్లికార్జున స్వామి ఆలయాల్లోనూ దొంగలు చోరీకి పాల్పడి హుండీలను అపహరించినట్లు స్థానికులు తెలిపారు.శనివారం అర్ధరాత్రి సమయంలో ఆలయాల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు ఆభరణాలు, హుండీలను దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం ఉదయం ఆలయాలకు వెళ్లిన స్థానికులు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి ధర్మారం ఎస్సై ఏ. శ్రీకాంత్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీంతో కలిసి ఆయా ఆలయాలను పరిశీలించి ఆధారాలు, వేలిముద్రలు సేకరించారు. వరుస ఆలయాల చోరీలతో ఆయా గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది.దొంగలను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా ఆకులు తిరుపతి

**ధర్మారం, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలం దొంగతుర్తిలో మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య ఆధ్వర్యంలో గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాపు సంఘం అధ్యక్షుడిగా ఆకుల తిరుపతి, ఉపాధ్యక్షుడిగా అనుమాల లచ్చన్న, కోశాధికారిగా కొడారి సతీష్, ప్రధాన కార్యదర్శిగా లైశెట్టి శంకరయ్య ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా సాయిరి లక్ష్మయ్య, నీలం సతీష్, లైశెట్టి శ్రీనివాస్, కొమిరెడ్డి శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, లైశెట్టి రాములు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గానికి కాపు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ కాపు అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాపు కులస్తులకు ఆకుల తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వం రెడ్డిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### - రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి

### - కోనరావుపేటలో రెడ్డి సంఘం సమావేశం

**కోనరావుపేట, సెప్టెంబర్.06(ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం రెడ్డి కుల సంఘాలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా మండలానికి విచ్చేసిన ఆయనకు రెడ్డి సంఘం నాయకులు సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చిన నాలుగు హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రూ. వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పూర్తి పాలకవర్గాన్ని నియమించాలన్నారు. గత ప్రభుత్వం రెడ్డి సంక్షేమ హాస్టల్ కోసం బడ్జెట్ లో కేటాయించిన 15 ఎకరాల భూమిని తిరిగి రెడ్డి సంక్షేమ సంఘానికి కేటాయించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని ప్రభుత్వ విభాగాల్లోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అడక్ కమిటీ అధ్యక్షులు కరెండ్ల రమేష్ రెడ్డి, ఓసి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాగిడి బాపూరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కస్తూరి భగవంతరెడ్డి,సింగిల్ విండో ఉపాధ్యక్షులు అనుపాటి భూమిరెడ్డి, రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం చేస్తుండటమే ప్రభుత్వ ధ్యేయం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- వేములవాడ 15వ వార్డులో ఘనంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు
- తొలి విడత గృహప్రవేశాలు అభినందనీయం..
- పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం: వేములవాడ మున్సిపల్ చైర్మన్





వేములవాడ,సెప్టెంబర్,06:ప్రజాజ్యోతి.

నిరుపేదల సొంతింటి కళను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ఆర్థిక కొరత లేకుండా చూసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికీ విడతల వారీగా నేరుగా ఖాతాల్లోకి నిధులు జమచేస్తూ, వారు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో నివసించేలా పాలకులు ప్రజా సంక్షేమ బాటలో పయనిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని 15వ వార్డు పరిధిలో గుడిసె మాధురి అనే లబ్ధిదారురాలికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతో పట్టణంలో తొలి విడత కింద మంజూరైన గృహాల్లో అత్యధిక శాతం ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకొని లబ్ధిదారులు సంతోషంగా గృహప్రవేశాలు కూడా చేసుకోవడం ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనులు అనుకున్న సమయానికి వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం నూతనంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, ఇంటి నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ స్వామి యాదవ్, గుడిసె కరుణాకర్, పలువురు స్థానిక నేతలు , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కొలనూరు గ్రామంలో బీజేపీ బూత్ అధ్యక్షుల నియామకం

- మండల అధ్యక్షుడు మిర్యాల కార్ బాలాజీ ఆధ్వర్యంలో నియామకాలు

కోనరావుపేట,సెప్టెంబర్.06 (ప్రజాజ్యోతి)



కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల కార్ బాలాజీ, ఆధ్వర్యంలో కొలనూరు గ్రామంలో బూత్ అధ్యక్షులను నియమించడం జరిగింది. 260వ బూత్ అధ్యక్షునిగా రెండోసారి వీరబోయిన తిరుపతి, 261వ బూత్ అధ్యక్షునిగా యాట శ్రీశైలం లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడి దేవేందర్ రావు, అభిషేక్, శంకర్, టి శ్రీనివాస్, టి పరశురాములు, శంకర్ రావు, శేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో రసమయి బొమ్మతో శవ యాత్ర

తిమ్మాపూర్,సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి )

కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల కేంద్రంలో రసమయి బొమ్మతో శవయాత్రను నిర్వహించారు. అనంతరం రాజీవ్ రహదారిపై రసమయి దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యేపై రసమయి చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమన్నారు. వంకర బుద్ధిగల రసమయి ప్రతిదాన్ని వంకరగానే ఆలోచిస్తూ



వక్రీకరణలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ పేదలకు వైద్య సహాయం అందించాలని ఉదాత్తమైన ఆలోచనతో వైద్య శిబిరం నిర్వహిస్తే ఆ శిబిరం పై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా రసమయి తన నీచ బుద్ధిని చాటుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయ కొలువు వెలగబెట్టిన రసమయికి ఆయన తల్లిదండ్రులు నేర్పించిన సంస్కారం ఇదేనా అని రమేష్ సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా రసమయి తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో చెప్పులు, చీపుర్లతో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంల కొత్త తిరుపతిరెడ్డి, గొట్టముక్కల సంపత్ రెడ్డి,చింతల లక్ష్మారెడ్డి,పొన్నాల సంపత్, శ్రీఎలక రాజు,రెడ్డిగాని రాజు,రాములు యాదవ్, పోతుగంటి శ్రీనివాస్,జావీద్ తదితరులు పాల్గొన్నారు.



# యువత ఫోన్లతో కాలక్షేపం కాదు.. క్రీడా మైదానంలో ఉండాలి: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా బాలురు, బాలికల జట్ల ఎంపిక ప్రక్రియ

## క్రీడలతోనే శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం: పుల్కం రాజు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడల్లో జిల్లా యువత ముందంజ వేయాలి

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

## వేములవాడలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం

**వేములవాడ,సెప్టెంబర్,06:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక ప్రక్రియ ఆదివారం జరిగింది. ఈనెల 26, 27, 28 తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలను పురస్కరించుకుని ఈ ఎంపికలను చేపట్టారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి యువత నిరంతరం స్మార్ట్‌ఫోన్లకు పరిమితమై సమయాన్ని వృథా చేసుకోవడం సరికాదని, స్మార్ట్‌ఫోన్‌లతో వచ్చే ఆనందం కంటే క్రీడా మైదానంలో పొందే అనుభవాలే జీవితానికి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. యువత ఆటపాటల్లో చురుగ్గా పాల్గొంటూ మైదానాల్లో కాలాన్ని గడపాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో మన జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ముందువరుసలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాదని, వాటి ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభించడమే కాకుండా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం మరియు క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతాయని చెప్పారు.రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పుల్కం రాజు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ బాధ్యతలను తన వద్దే ఉంచుకుని, విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించే దిశగా అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాజన్న సిరిసిల్ల నియోజకవర్గంలో దాదాపు రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ ప్రాంత విద్యా రంగానికి తలమానికంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యం లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. చివరగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా క్రమశిక్షణతో క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, రాజన్న సిరిసిల్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కబడ్డీ క్రీడ అభిమానులు పాల్గొన్నారు.



# శ్రీ కాటమరాజు దేవాలయం పున ప్రతిష్ట

**మంథని, సెప్టెంబర్ 06**

మంథని పట్టణంలోని కాటమరాజు (కంట మహేశ్వరుడు) దేవాలయం లో పున ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు తమ కుల దైవాన్ని పురోహితుల మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్టించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో కాటమరాజు విగ్రహ ప్రతిష్టను గౌడ సంఘం మంథని ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం తో భారీగా కుల సోదరులు తరలివచ్చారు.



# బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ఫిర్యాదు

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి)**

ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు అసత్య, అవమానకర ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆదివారం కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఎం ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో, బహిరంగంగా కించపరిచేలా ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు.సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోను అవమానకర రీతిలో మార్ఫింగ్ చేసి 'ఓటుకు నోటు' అంటూ ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని అంజన్ కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారం ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని తెలిపారు.ప్రజా పాలనలో ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్కసుతోనే బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు, విషప్రచారం చేస్తున్నారని అంజన్ కుమార్ మండిపడ్డారు. ప్రజాప్రతినిధులపై బాధ్యతారహితంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సీఎం ఫొటోను మార్ఫింగ్ చేసి ప్రచారం చేసిన, ప్రచారం చేస్తున్న వ్యక్తులు, నాయకులతో పాటు కార్యక్రమాన్ని నిర్వహించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.ఫిర్యాదు కార్యక్రమంలో ఆర్జీపీఎస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మడుపు మోహన్, కార్పొరేటర్ వరాల నరసింగం, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ అలీతో పాటు షాహిద్, పెంట శేఖర్, మహమ్మద్ ఇమ్రాన్, మహాలక్ష్మి, వసీం, ఫహద్, మాజిద్ అలీ, నెల్లి నరేష్, అరుణ్ విలాసాగర్, ఆసిఫ్, మహేష్, శ్రీనివాస్, ఇమ్రాన్ ఘని తదితరులు పాల్గొన్నారు.




# వర్షం లేకున్నా..కరెంట్ కష్టాలు!

## - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై మండల కేంద్రంలో చర్చ

**మల్లాపూర్, సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి :**

మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా పెద్దగా వర్షాలు, ఈదురు గాలులు లేకున్నా విద్యుత్ సమస్య మాత్రం తీరడం లేదు.తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో మండల కేంద్ర సమస్యలపై ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపులో విద్యుత్ సమస్యపై తీవ్ర చర్చ జరుగుతోంది.సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు స్పందించకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తిస్తూ అందుబాటులో ఉంటే సమస్య ఈ స్థాయికి చేరుకునేది కాదని వ్యాఖ్యానిస్తున్నారు.మండల కేంద్రంలో విధులు నిర్వహించాల్సిన విద్యుత్ అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండకుండా చుట్టుపక్కల పట్టణాల్లో ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎవరు అందుబాటులో ఉంటారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకుంటే అధికారులు సకాలంలో స్పందిస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా విద్యుత్ ఉన్నత అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ కుటుంబం నుంచి వైద్య విద్యకు, కాలేజీలో సీటు సాధించిన ఆయేషా,కు ఘన సన్మానం,

**ఎండపల్లి, సెప్టెంబర్ 6,ప్రజా జ్యోతి**

పేదరికం, ఆర్థిక ఇబ్బందులు లక్ష్యానికి అడ్డుకావని నిరూపించింది ఓ గ్రామీణ విద్యార్థిని. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అంకుష్ అజీజ్, దంపతుల కుమార్తె మహమ్మద్ ఆయేషా జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తల్లిదండ్రులు.తమ కుమార్తెను ఎలాగైనా డాక్టర్‌గా చూడాలన్న సంకల్పంతో ప్రోత్సహించారు. వారి ప్రోత్సాహానికి తోడు ఆయేషా పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించి తల్లిదండ్రుల కలను సాకారం చేసింది.ఈ సందర్భంగా ఎండపల్లి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆయేషాను వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఆమె తల్లిదండ్రులను అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి కష్టపడి వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. ఆయేషా భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.



# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

### - దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తిగా కుంటుపడిందని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. గ్రామాల్లో పారిశుధ్యం, చెట్ల పెంపకం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు, కల్వర్టుల నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు సైతం సక్రమంగా అందడం లేదన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నెపంతో కొంతకాలం నిధులు విడుదల చేయకుండా, ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు. ఫలితంగా గ్రామాలు నిరాదరణకు గురవుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 'ప్రజాపాలన' అని చెప్పుకోవడమే తప్ప, ప్రజల అవసరాలపై సరైన దృష్టి పెట్టడం లేదని దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి శుక్రవారం గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఫాగింగ్ చేపట్టేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద పెరిగి ప్రజారోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, ఫాగింగ్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మంచినీరు, లైటింగ్, రోడ్లు, కల్వర్టులు తదితర



మౌలిక వసతులను మెరుగుపరచాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. గ్రామ పంచాయతీలకు తక్షణమే నిధులు విడుదల చేసి, నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తూ గ్రామీణ ప్రజల రోజువారీ జీవితాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని దాసరి మనోహర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దీ=ా మండల ఉపాధ్యక్షుడు సలేంద్ర రాములు గ్రామ సర్పంచ్ నర్ల లక్ష్మి పోల్ రాజు, ఉప్పు సర్పంచ్ పర్స శంకరయ్య, నార్ల అంజయ్య, పెగడ శ్రీనివాస్, దేవనంది లక్ష్మణ్, శ్రీకాంత్,శ్రీనివాస్,నార్ల సాయి యాదవ్, బత్తుల శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, సంతోష్, సంతోష్,రమేష్,అరవింద్, కార్యకర్తలు ఉన్నారు.

# జాతీయ స్థాయిలో ప్రగతి హై స్కూల్ సత్తా

## - బెస్ట్ స్కూల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్2026 అవార్డు కైవసం

**రాయికల్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి హైస్కూల్ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. నేషనల్ స్కూల్ అవార్డ్స్2026లో "బెస్ట్ స్కూల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్2026" విభాగంలో ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును పాఠశాల యాజమాన్యం ఆదివారం అందుకుంది.న్యూఢిల్లీ ద్వారకలోని ఐటీసీ హోటల్ లో ఆదివారం నిర్వహించిన నేషనల్ స్కూల్ అవార్డ్స్2026 పురస్కార ప్రదానోత్సవంలో ఈ అవార్డును ప్రగతి హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,యాజమాన్య ప్రతినిధులు గోపాల్ రెడ్డి,మల్లేష్ స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ విభాగంలో ప్రగతి హై స్కూల్ ఎంపికై జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం







వ్యక్తం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణ, ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు ఈ జాతీయ గుర్తింపు లభించడం గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పేర్కొన్నారు. ఈ అవార్డు పాఠశాల భవిష్యత్ ప్రగతికి మరింత స్ఫూర్తినిస్తుందని తెలిపారు.రాయికల్ ప్రగతి విద్యాలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల విద్యాభిమానులు, పూర్వ విద్యార్థులు, స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల కేబినెట్ మంత్రి చిరాగ్ పాస్వాన్,ఎన్ఎస్ఏ ఫౌండర్ శిఖా, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ పార్లమెంటు లోక్ సభ డాక్టర్ ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ లోక్ సభ సెక్రటేరియట్ నిఖిల్ మిగ్లాని,డా. గౌరవ్ కపూర్, సుమిత్ వర్మ,సోమా సింగ్,అభిషేక్ కె. యాదవ్, నీనా భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వై. అనూప్ రావు జన్మదిన వేడుకలు

## - నివాసంలో బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు
## - శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు









**కోరుట్ల, సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ డాక్టర్ వై. అనూప్ రావు జన్మదిన వేడుకలు కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ అనూప్ రావు నివాసంలో నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ అనూప్ రావును శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

### - పార్టీ శ్రేణుల భారీ హాజరు

డాక్టర్ అనూప్ రావు జన్మదిన వేడుకలకు జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షులు దొనికెల నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్ తదితరులు హాజరయ్యారు. అలాగే కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు చెందిన కౌన్సిలర్లు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందె నవీన్, ఉపాధ్యక్షులు గోనెల రాజశేఖర్, వివిధ మండలాల అధ్యక్షులు పంచరి విజయ్ కుమార్, గోపిడి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని డాక్టర్ అనూప్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

### - అన్ని వర్గాల నుంచి అభినందనలు

పైడిమడుగు సర్పంచ్ బడుగు భూమేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జోగినిపెల్లి సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఇబ్రహీంపట్నం నాయకులు సురేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి తదితరులతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోరుట్ల పట్టణ యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, బీజేవైఎం నాయకులు కూడా వేడుకల్లో పాల్గొని డాక్టర్ అనూప్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### - వైద్యులు, వ్యాపారవేత్తలు, సంఘాల ప్రతినిధుల హాజరు

ఈ వేడుకలకు కోరుట్ల పట్టణంలోని ఐఎంఏ వైద్యులు, ఆర్‌ఎంపీ వైద్యులు, వ్యాపారవేత్తలు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రముఖులు హాజరై డాక్టర్ అనూప్ రావును అభినందించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### - ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్ష

డాక్టర్ వై. అనూప్ రావు నాయకత్వంలో కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ మరింత బలోపేతం కావాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో డాక్టర్ అనూప్ రావు నివాసం సందడిగా మారింది. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలు, పట్టణాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువ మోర్చా నాయకులు, వైద్యులు, వ్యాపారవేత్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్లు.. లారీలతో ఛిద్రమైన రహదారి ?

## - అడుగడుగునా గుంతలతో.. రైతులకు తప్పని తిప్పలు

**ఎండపల్లి, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి,**

భారీ వాహనాల రాకపోకలతో రహదారులు ఛిద్రమవుతున్నాయి.మట్టి తరలించే టిప్పర్ లారీలు, రైస్‌మిల్లులకు ధాన్యం తరలించే లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి.దీంతో రోడ్లు అడుగడుగునా గుంతలమయంగా మారుతున్నాయని రైతులు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గుల్లకోట గ్రామంలో ప్రయాణ ప్రాంగణం సమీపంలోని ఎల్లమ్మ ఆలయం నుండి రైస్ మిల్ కు వెళ్లే దారిలో వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటకు యూరియా బస్తాలు తీసుకువెళ్లే క్రమంలో త్రి చక్ర, ద్విచక్ర వాహనాలపై వెళ్లే రైతులకు ప్రయాణం సవాలుగా మారింది.రాత్రివేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షం పడితే గుంతల్లో నీరు చేరి పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.రోడ్డుపై గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోవడంతో పాటు అదుపుతప్పే ప్రమాదం ఉందని వర్షాకాలంలో తమ కష్టాలు మరింత పెరుగుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భారీ వాహనాల రాకపోకలతో రహదారి మరింత దెబ్బతింటోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.రహదారి దుస్థితిపై అధికారులు తక్షణమే స్పందించాలని గుంతలను పూడ్చి రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నదాతలు కోరుతున్నారు,





# ముదిరాజ్ భవనానికి స్థలం కేటాయించాలి

**మేడిపల్లి: సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలో ముదిరాజ్ సేవా సంఘం భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించాలని కోరుతూ సంఘ ప్రతినిధులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి నాగరాజు, ముదిరాజ్ యువ సభ్యులు ఊరుమడ్ల మహేష్, జెంగిలి శ్రీనివాస్, జిన్నా నరేష్, ఊరుమడ్ల హన్మాండ్లు, నీలం రాజు, నీలం నవీన్ పాల్గొన్నారు.



# బుగ్గారంలో వీహెచ్‌పీ నూతన కమిటీ ఎన్నిక

## - గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేయాలి- అల్లం దుర్గాప్రసాద్



**బుగ్గారం సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) బుగ్గారం మండల కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. జగిత్యాల జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని నియమించారు. మండల అధ్యక్షుడిగా సాన మల్లేశం, కార్యదర్శిగా గడ్డం రమేష్, ఉపాధ్యక్షులుగా సిరికొండ రామన్న, విజయలక్ష్మి, సహకార్యదర్శిగా దొంతమల్ల నరేష్, సహకార దర్శిగా బొద్దుల శ్రీనివాస్‌ను నియమించారు.గోరక్షా ప్రముఖ్‌గా పోలంపల్లి మల్లేశం, సేవా ప్రముఖ్‌గా ఏలేశ్వరం ప్రశాంత్, సత్సంగ్ ప్రముఖ్‌లుగా లింగన్న, కట్కూరి ఆంజనేయులు, సహ సత్సంగ్ ప్రముఖ్‌గా పెద్దనవేణి రాఘన్న, సహ గోరక్షా ప్రముఖ్‌గా పరమాల చిలుకయ్య, బజరంగ్‌దళ్ ప్రముఖ్‌గా బెజ్జారపు రాజు, సహ ప్రముఖ్‌గా బొడ్డు నరేష్‌ను నియమించారు.అదేవిధంగా బుగ్గారం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కూతురు పోషమల్లు, కార్యదర్శిగా మొగిలి కిషన్, సహకార్యదర్శిగా పెద్దనవేణి రెడ్డి, బజరంగ్‌దళ్ ప్రముఖ్‌గా చల్ల అనిల్, సేవా ప్రముఖ్‌గా చల్ల తిరుపతిని నియమించారు.ఈ సందర్భంగా వీహెచ్‌పీ సామాజిక సమరసత ప్రాంత టోలి సభ్యుడు అల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన విశ్వహిందూ పరిషత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయాలను కేంద్రంగా చేసుకుని వారానికి ఒకరోజు గంటపాటు సత్సంగ్ నిర్వహించడం ద్వారా హిందూ బంధువులకు చేరువ కావడంతో పాటు ఐక్యత, సంఘటనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. బడి, గుడి, సంస్కృతి, గోమాతలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించాలని, మతమార్పిడులు జరగకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్ స్థాపన దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నక్కరాజు, జక్కుల లింగారెడ్డి, సుంకం ప్రశాంత్, కప్పల మల్లేష్, జంగా రమేష్, చీపిరిశెట్టి దేవేందర్, ఆసం సురేష్, కంటే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 32వ వార్డులో కుక్కల బెడద..ప్రజల్లో భయాందోళన

## - ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా?

## - మున్సిపల్ అధికారులపై కౌన్సిలర్ వసీం ఆగ్రహం

## - వీధి కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కోరుట్ల, సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలోని 32వ వార్డులో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కల కారణంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యపై 32వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ వసీం తీవ్రంగా స్పందించారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### "ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా?"

కుక్కల బెడదపై అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించాలని కౌన్సిలర్ వసీం కోరారు. "ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ముందుగానే చెబుతున్నాం. ప్రమాదం జరిగిన తర్వాత అధికారులు స్పందిస్తారా? అప్పటి వరకు ప్రజలు భయంతోనే జీవించాలా?" అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రత్యేకంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయాల్లో, వృద్ధులు బయటకు వచ్చే సమయంలో వీధి కుక్కలు గుంపులుగా సంచరించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ద్విచక్ర వాహనదారుల వెంట కుక్కలు పరుగెత్తడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కుక్కల దాడులతో పాటు వాటిని తప్పించుకునే క్రమంలో కూడా ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.



### అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి

32వ వార్డులో కుక్కల సమస్యపై మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని కౌన్సిలర్ వసీం డిమాండ్ చేశారు. కుక్కలను నియంత్రించేందుకు నిబంధనలకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టి, ప్రజలు నిర్భయంగా రాకపోకలు సాగించేలా చూడాలని కోరారు.ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందుగానే సమస్యను పరిష్కరించాలి. అధికారులు వెంటనే స్పందించి కుక్కల బెడదను తగ్గించాలి. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి అని వసీం స్పష్టం చేశారు.

### ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

కోరుట్ల మున్సిపాలిటీలో మొత్తం 33 వార్డులు ఉన్నాయని అధికారిక మున్సిపల్ సమాచారం పేర్కొంటోంది. ప్రజల నుంచి వచ్చే పారిశుధ్యం, వీధి సమస్యలపై ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. 32వ వార్డులో నెలకొన్న వీధి కుక్కల సమస్యను ఇకనైనా అధికారులు తీవ్రంగా పరిగణించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ వసీం కోరుతున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తుగా స్పందించి ప్రజలకు భద్రత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

---

# స్మార్ట్ కార్డుతో సంక్షేమ పథకాలకు భరోసా!

## గ్రామ సర్పంచ్  మల్లేష్ గౌడ్



**ఎండపల్లి, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచి గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో 770 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో రెండు రేషన్ దుకాణాలు ఉండగా మొత్తం 1,191 పాత రేషన్ కార్డులు ఉన్నాయని సర్పంచి తెలిపారు. పాత కార్డుదారులతో పాటు కొత్త కార్డులు పొందిన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు కార్డులోని క్యూఆర్ కోడ్ ద్వారా కుటుంబంలోని ప్రతి సభ్యుడి వివరాలు కనిపిస్తాయని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ, ఇతర పథకాల ప్రయోజనాలు అందనున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించిందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, రేషన్ డీలర్లు పాలకుర్తి శుభాష్, గౌరు స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ముత్యాల ప్రశాంత్



**బుగ్గారం సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):**
మండలంలోని మద్దునూరు గ్రామానికి చెందిన ముత్యాల ప్రశాంత్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం భీమారం మండలం గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు విద్యా, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు.ప్రశాంత్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంపై గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అస్పాక్ హుస్సేన్, విద్యాధికారి మధుసూదన్‌రెడ్డి, తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌ను గ్రామస్తులు, మిత్రులు, విద్యాభిమానులు అభినందించారు.

# మేడిపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం



**మేడిపల్లి: సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**
గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే సందేశంతో మేడిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మేడిపల్లి బస్‌స్టాప్ పరిసరాలతో పాటు చత్రపతి శివాజీ విగ్రహం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మకిలి దాసు, దేశవేని కృష్ణ, ఆర్మూరి హరీష్,మల్లారెడ్డి, ఆర్మూరి వంశీ, బంద్ర అనిల్, కేతవేణి మనోజ్, బంద్ర దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి ?

**వెల్గటూర్, సెప్టెంబర్ 6 , ప్రజా జ్యోతి**
విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతిచెందిన సంఘటన వెల్గటూర్‌లో చోటుచేసుకుంది.వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మధ్యప్రదేశ్ రాష్ట్రం సైడోర్ జిల్లా గుర్తారా మండలం పటేర్‌టోలా గ్రామానికి చెందిన రాహుల్ బైగా (21) వెల్గటూర్‌లోని శ్రీ ఆంజనేయ క్రషర్‌లో పనిచేస్తున్నాడు. సెప్టెంబర్ 5న క్రషర్‌లో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి సోదరుడు చోటు బైగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

